RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 63 | పేజీలు : 4 | శుక్రవారం 4 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



రికార్డు సృష్టించిన

## ఇటలీ ప్రధాని..

'నా స్నేహితురాలు మెలోనీ' అంటూ మోదీ అభినందనలు

ఇటలీలో ఎక్కువ కాలం పనిచేసిన ప్రధానిగా రికార్డు సృష్టించిన మెలోనీ

మెలోనీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేసిన ప్రధాని మోదీ

రాజమండ్రిలో సగం కాలుష్యానికి

## కారణం ఇదే



పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తున్న ఆంధ్ర పేపర్ మిల్లు

రాజమండ్రి కాలుష్యంలో సగం ఆ పరిశ్రమ వల్లేనన్న పవన్

పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

కోర్టు కేసులను వేగవంతం చేయాలని న్యాయవాదులకు ఆదేశాలు

స్వచ్ఛ గోదావరి లక్ష్యంగా ముందుకెళతామన్న ప్రభుత్వం

## ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు

అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!

మోదీని కలవడానికి ట్రంప్ ఆసక్తిగా ఉన్నారన్న సెర్గియో గోర్

డిసెంబర్‌లో జీ20 సదస్సు కోసం అమెరికా పర్యటనకు మోదీ

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారయ్యే సూచనలు

500 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం

భారత్ విశ్వసనీయ రక్షణ భాగస్వామి అన్న గోర్



### ఎన్టీఆర్ ఆశయాలను ఆచరణలోకి తెచ్చింది చంద్రబాబే

- పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్టీఆర్ పునాదులు వేశారన్న కాలవ శ్రీనివాసులు
- సంక్షేమం, అభివృద్ధిని సమతుల్యం చేస్తూ చంద్రబాబు పాలన సాగిస్తున్నారని కితాబు

## ఇంటింటికీ తెలుగుదేశం

- 45 రోజుల లక్ష్యం ముందే పూర్తి..
- కోటి కుటుంబాలను పలకరించిన టీడీపీ
- కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనపై టీడీపీ భారీ ప్రచార కార్యక్రమం
- 'ఇంటింటికీ తెలుగుదేశం' పేరుతో 45 రోజుల డోర్ టు డోర్ యాత్ర
- లక్ష్యానికి ముందే కోటి కుటుంబాలను సందర్శించి రికార్డు సృష్టించిన శ్రేణులు
- ప్రభుత్వ విజయాలను వివరిస్తూ, స్థానిక సమస్యలపై ఫీడ్‌బ్యాక్ సేకరణ
- కార్యకర్తలను అభినందించిన టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేశ్



హైదారాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) చేపట్టిన బృహత్తర ప్రచార కార్యక్రమం 'ఇంటింటికీ తెలుగుదేశం -2 ఏళ్ల నమ్మకం -అభివృద్ధి, సంక్షేమం' రికార్డు స్థాయిలో విజయవంతంగా కొనసాగుతోంది. 45 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటినీ పలకరించాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, నిర్దేశిత గడువు కంటే ముందే కోటికి పైగా కుటుంబాలను సందర్శించి చారిత్రక మైలురాయిని అందుకుంది. ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరిస్తూనే, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడమే లక్ష్యంగా ఈ యాత్ర సాగింది. ఈ చారిత్రక విజయంపై టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణుల కృషిని అభినందిస్తూ ఆయన ప్రత్యేకంగా స్పందించారు. "ఇంటింటికీ తెలుగుదేశం-2026 కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం రెండేళ్ల - మిగతా3లో

## ఆ పోస్టులతో మాకు సంబంధం లేదు

- తన పేరుతో సర్క్యులేట్ అవుతున్న పోస్టులను ఖండించిన కొండా సురేఖ
- క్రమశిక్షణ చర్యల కింద కేబినెట్ నుంచి సురేఖకు ఉద్వాసన
- కుమార్తె వ్యాఖ్యలపై ఇచ్చిన షోకాజ్ నోటీసుతో మొదలైన వివాదం
- అధిష్ఠానాన్ని బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని రేవంత్ రెడ్డిపై ఆరోపణ
- కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేసిన మాజీ మంత్రి



హైదారాబాద్

తెలంగాణ కేబినెట్ నుంచి ఉద్వాసనకు గురైన కొండా సురేఖ, తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తన కుటుంబానికి సంబంధం లేని కొన్ని పోస్టులు వివిధ సోషల్ మీడియా వేదికలపై సర్క్యులేట్ అవుతున్నాయని, వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం ఆమె 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. "త్వరలో బిగ్ అప్‌డేట్", "నిరీక్షణకు తెరపడనుంది" వంటి వ్యాఖ్యలతో ఉన్న పోస్టులు తన దృష్టికి వచ్చాయని, వాటిని ఎవరూ నమ్మవద్దని కోరారు. తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల వివరాలను సైతం ఆమె పంచుకున్నారు. మంత్రి పదవి నుంచి తనను తొలగించిన మరుసటి రోజే ఈ ప్రచారం జరగడం గమనార్హం. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై ముఖ్యమంత్రి - మిగతా3లో

## సర్టిఫికెట్లు లేకున్నా అప్లై చేసుకోవచ్చు



- తెలంగాణలో కొత్త పింఛన్ దరఖాస్తుదారులకు ఉపశమనం
- ఆన్‌లైన్, మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం
- వెరిఫికేషన్ సమయంలో మాత్రం సర్టిఫికెట్లు తప్పనిసరి
- సర్టిఫికెట్ల జాప్యంతో అర్హులకు ఇబ్బందులు
- దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఊరట
- కొత్త పింఛన్లకు సెప్టెంబర్ 15 చివరి తేదీ

హైదారాబాద్

కొత్త పింఛన్ కోసం ఎదురుచూస్తున్న అర్హులకు తెలంగాణ ప్రభుత్వం ఊరటనిచ్చింది. దరఖాస్తు సమయంలో ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేకపోయినా.. వాటి కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ముందుగా కొత్త పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం, సెర్ప్ వెల్లడించింది. దీంతో సర్టిఫికెట్లు రావడంలో జాప్యం కారణంగా దరఖాస్తు గడువు మిస్ అవుతుందేమోనని ఆందోళన చెందుతున్న వారికి ఉపశమనం లభించింది. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. అయితే దివ్యాంగుల సర్టిఫికెట్లు, కులం, ఆదాయం, మరణ ధ్రువీకరణ పత్రాలు పొందడంలో ఆలస్యం జరుగుతున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ, తహసీల్దార్ కార్యాలయాలు, సదరం క్యాంపుల నుంచి సర్టిఫికెట్లు పొందేందుకు సమయం పడుతుండటంతో అర్హులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సర్టిఫికెట్ల కోసం ఆగకుండా ముందుగా ఆన్‌లైన్‌లో లేదా నిర్దేశిత మీసేవా కేంద్రాల్లో కొత్త పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని సెర్ప్ స్పష్టం చేసింది. అయితే ఇక్కడే ఓ కీలక నిబంధన ఉంది.

**వెరిఫికేషన్‌లో మాత్రం తప్పనిసరి**

దరఖాస్తు చేసే సమయంలో ధ్రువీకరణ పత్రాలు లేకపోయినా ఫర్వాలేదు. కానీ అధికారులు దరఖాస్తును పరిశీలించే సమయంలో మాత్రం సంబంధిత సర్టిఫికెట్లను తప్పనిసరిగా సమర్పించాలి. కాబట్టి దరఖాస్తు చేసుకున్న తర్వాత అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సిద్ధం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



### కొండా సురేఖను తొలగించారు..

### పొంగులేటి సంగతి ఏమిటి?

- రేవంత్‌ను వ్యక్తిగతంగా విమర్శించారనే కొండా సురేఖపై వేటు వేశారన్న హరీశ్
- 22ఏ పేరుతో రైతులను పీడిస్తున్న పొంగులేటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న
- భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నాడని మండిపాటు

కొండా సురేఖ తొలగింపు

## నిర్ణయం బాధాకరం

- కొండా సురేఖ తొలగింపుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందన
- అయితే పార్టీ క్రమశిక్షణే అత్యంత ముఖ్యమని స్పష్టీకరణ
- హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని హెచ్చరిక
- పార్టీలోనే కొనసాగితే సురేఖకు అవకాశాలు ఉంటాయని సూచన
- సీఎం రేవంత్ రెడ్డి ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయరని స్పష్టీకరణ



హైదారాబాద్

తెలంగాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ నిర్ణయం బాధ కలిగించేదే అయినా, పార్టీ క్రమశిక్షణే అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖ కుమార్తె సుస్మిత పార్టీపై చేసిన తీవ్ర వ్యాఖ్యలను సురేఖ వెంటనే ఖండించకపోవడాన్ని ఏఐసీసీ చాలా తీవ్రంగా పరిగణించిందని మహేశ్ గౌడ్ తెలిపారు. ఆమె వైఖరి అభ్యంతరకరంగా ఉందని, అందుకే క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా అధిష్ఠానం ఈ చర్యలు తీసుకుందని వివరించారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే చర్చించడానికి పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, ప్రధాన కార్యదర్శి వంటి అనేక అంతర్గత వేదికలు ఉన్నాయని గుర్తుచేశారు. వాటిని కాదని బహిరంగంగా మీడియాతో మాట్లాడటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. "కాంగ్రెస్ పార్టీలో ఏ నాయకుడైనా మాట్లాడేటప్పుడు హద్దులు దాటితే చర్యలు తప్పవు" అని ఆయన అన్నారు. అయితే, కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆమె పార్టీలో ఉంటే - మిగతా3లో

## పెద్దమ్మ అంత్యక్రియ ల్లో సవితమ్మ.

**....భౌతిక దేహానికి నివాళులర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి సవితమ్మ.**



**పెనుకొండ సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంత్రం.** పెనుకొండ మండలం రాంపురం గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ శ్రీనివాసులు తల్లి, రాష్ట్ర మంత్రి సవితమ్మ పెద్దమ్మ జయమ్మ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి సవితమ్మ రాంపురం గ్రామానికి చేరుకుని తన పెద్దమ్మ జయమ్మ భౌతిక దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జయమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


శుక్రవారం 4 సెప్టెంబర్ 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా


# ద్వాపర యుగాన్ని తలపించిన ప్రశాంతి నిలయం..!!

### భక్తి, ప్రేమ, ఆనందాల మధ్య వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### గోకులం నుంచి గోవుల రాక - ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ గోవులకు ఆహారం





**పుట్టపర్తి, సెప్టెంబర్ 4 (సీమవార్త బ్యూరో) :**





దైవ అవతారాన్ని స్మరించుకునే ఆధ్యాత్మిక వేడుకగా శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ప్రశాంతినిలయంలో శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా సాయి కుల్వంత్ సభా మండపం నీలిరంగు కాంతులతో, నెమలి పింఛాలు, వేణువులు, తాజా ఫలాలతో ద్వాపర యుగాన్ని తలపించేలా ముస్తాబైంది. ఉదయం ప్రశాంతి భజన్ బృందం అందించిన సంగీత కార్యక్రమం భక్తులను పరవశింపజేసింది. కృష్ణాష్టకంతో ప్రారంభమైన కార్యక్రమం కరుణిసో రంగ, హరి గుణ్ గావో, పరసి హరి కే చరణ్, భగవద్గీత శ్లోక పఠనం, మోహన మురళీ నాదంతో కొనసాగి మధురాష్టకంతో ముగిసింది. అనంతరం గోకులం నుంచి గోవులు, దూడలు విద్యార్థులు, వేదఘోష, భజనల నడుమ ఊరేగింపుగా మండపానికి చేరుకున్నాయి. దశాబ్దాలుగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారు స్వయంగా జన్మాష్టమి సందర్భంగా గోవులకు ఆహారం అందిస్తూ వచ్చారు. అదే ప్రేమపూర్వక సంప్రదాయాన్ని కొనసాగిస్తూ శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్ , ఇతర ట్రస్ట్ సభ్యులు గోవులకు ఆహారం అందించారు. అంతేకాకుండా ఆశ్రమ ప్రాంగణంలో సంరక్షిస్తున్న హాస్టల్ కుక్కలు, కుందేళ్లు, జింకలు, పక్షులకు కూడా ఆహారం అందించడం ద్వారా "ప్రతి జీవిలోనూ దైవాన్ని దర్శించాలి" అనే భగవాన్ సందేశాన్ని చాటిచెప్పారు. విద్యార్థులు ప్రేమతో రూపొందించిన శుభాకాంక్ష కార్డులు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేదఘోష, మధుర భజనలు, కృష్ణ నామస్మరణ, గోసేవ, జీవకారుణ్యం, విద్యార్థుల ప్రేమార్పణలతో జన్మాష్టమి వేడుకలు భక్తి, ప్రేమ, ఆనందాల దివ్య సంగమంగా నిలిచాయి.

## శాంతి, సద్భావనలే... మానవ జీవితానికి వెలుగు..!!

--కళ్యాణదుర్గంలో 6న సద్భావన శాంతి యాత్ర --40 అడుగుల వాయు లింగం ప్రదర్శన.. సినీ నటుడు శ్రీకాంత్ రాక



**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 4, సీమవార్త సాయంత్రం**

ప్రశాంతమైన మనసు.. పవిత్రమైన ఆలోచన.. సాత్వికమైన జీవన విధానమే మానవ జీవితానికి నిజమైన సంపద అని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నిర్వాహకులు కమలాక్షి అక్కయ్య, జ్యోతి అక్కయ్య అన్నారు. సమాజంలో శాంతి, సద్భావన, ఆధ్యాత్మిక చింతన, నైతిక విలువలను పెంపొందించాలనే మహత్తర సంకల్పంతో సంస్థ విశేష సేవలు అందిస్తోందన్నారు. ఈ నెల 6న కళ్యాణదుర్గంలో సద్భావన శాంతి యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక జయనగర్ కాలనీలోని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు కార్యక్రమ వివరాలను వెల్లడించారు. జయనగర్‌లోని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం నుంచి సద్భావన శాంతి యాత్ర ప్రారంభమై సాయిబాబా గుడి, టీ సర్కిల్ మీదుగా మార్కెట్ యార్డుకు చేరుకుంటుందని తెలిపారు. శాంతి, ప్రేమ, సోదరభావం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే సందేశంతో యాత్ర సాగుతుందని పేర్కొన్నారు.

**40 అడుగుల వాయు లింగం ప్రత్యేక ఆకర్షణ:-**

మార్కెట్ యార్డులో నిర్వహించనున్న కార్యక్రమంలో 40 అడుగుల వాయు లింగం ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని నిర్వాహకులు తెలిపారు. శివతత్త్వం, ఆత్మచింతన, ధ్యానం, ప్రశాంతతకు ప్రతీకగా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆధ్యాత్మిక భావనతో కూడిన ఈ కార్యక్రమం ప్రజలను ఆకట్టుకోవడంతో పాటు అంతర్ముఖ చింతనకు దోహదపడుతుందని వివరించారు.

**25 ఏళ్ల ఆధ్యాత్మిక సేవకు సిల్వర్ జూబ్లీ:-**

కళ్యాణదుర్గం పట్టణంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సేవలు ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన శివ ధ్యాన మందిరం, భవన సముదాయాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ హాజరుకానున్నారని తెలిపారు. ఆధ్యాత్మిక ప్రసంగికులుగా 1008 సిద్ధలింగ రాజదేశికేంద్ర శివాచార్య పాల్గొంటారని చెప్పారు. డాక్టర్ బ్రహ్మకుమార్ రాజయోగి బసవరాజ్ రాజర్షి, చన్నవీర శివాచార్య మహాస్వామిగళు తదితర ఆధ్యాత్మిక ప్రముఖులు పాల్గొని ఆధ్యాత్మిక సందేశాలను అందించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కూడా కార్యక్రమానికి హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**45 దేశాల్లో ఆధ్యాత్మిక సేవలు:-**

ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రపంచవ్యాప్తంగా 45 దేశాల్లో శాఖలను కలిగి ఉందని నిర్వాహకులు తెలిపారు. సుమారు 10 లక్షల మంది విద్యార్థులు ఆధ్యాత్మిక, రాజయోగ, నైతిక విలువల శిక్షణ పొందుతున్నారని చెప్పారు. జాతి, మత, కుల భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ఉచితంగా ఆధ్యాత్మిక శిక్షణ అందిస్తూ మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నైతిక విలువలు, సద్భావన పెంపొందించే దిశగా సంస్థ పనిచేస్తోందన్నారు. మనసులోని అశాంతిని తొలగించి, ఆలోచనల్లో స్వచ్ఛతను నింపి, సమాజంలో ప్రేమ, సోదరభావం, శాంతి నెలకొల్పడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. 6న జరిగే సద్భావన శాంతి యాత్ర, సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక సందేశాన్ని అందిపుచ్చుకోవాలని నిర్వాహకులు కోరారు. మీడియా సమావేశంలో నిర్మలక్క అక్కయ్య, వీణ అక్కయ్య, శకుంతల అక్కయ్య, బ్రహ్మకుమారి నిర్మల అక్కయ్య, విజయ అక్కయ్య, శివప్రసాద్ తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాలు ఎన్నో.... దొరికిన జాబు లు కొన్నే..!!




### ...వృథాగా మారిన వృత్తి శిక్షణా తరగతులు.

### --- జాబ్ మేళాతో నిర్వీర్యంగా మారుతున్న యువశక్తి

### ---- ఏం ఎస్ ఎం ఇ. కి ప్రోత్సాహం అత్యవసరం

**అనంతపురం డెస్క్ - సీమ వార్త సాయంత్రం.**

చదువులు, డిగ్రీలు విద్యార్థులు ,( యువత ) భవిష్యత్ కు ఏ మాత్రం ఉపయోగకరంగా లేవు. కొన్నేళ్లుగా ఈ వాస్తవాలు తెలిసిన ప్రభుత్వాలు వృత్తి విద్యాశిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి కంప్యూటర్ విద్య, ఆంగ్ల భాష పరిజ్ఞానం పెంచి చిన్న చిన్న ఉద్యోగాలకు ప్రైవేట్ సెక్టార్లో వారిని పంపుతున్నారు. ఎన్నో ఆశలతో ఆ ఉద్యోగాలలో చేరిన యువత అక్కడి పరిస్థితులకు జడిసి తిరిగి ఇంటి దోవ పడుతున్నారు.కాగా ఈ విధానాలతో పెద్దగా యువత గమ్యం చేరలేక పోతుందని తెలిసికూడా ప్రభుత్వాలు మరో ప్రత్యామ్నాయ మార్గాన్ని ఆలోచించడం లేదు.దీనితో యువత ముందడుగు వేయలేక చతికల పడుతుంది. వివరాలు ఇలా ఉన్నాయి..గతంలో డాక్టర్ వై ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఈ విధానానికి ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున ప్రోత్సాహం లభించింది..ఈ విధానంలో భాగంగా గ్రామీణ యువత 10 తరగతి నుండి డిగ్రీ వరకు చదివిన వారికి రెండు నెలల శిక్షణ ను ఇవ్వడం జరిగింది..శిక్షణా సమయంలో భోజనం, వసతి మొత్తం ప్రభుత్వమే కల్పిస్తుంది.ఇందుకోసం ప్రత్యేకంగా కొందరు శిక్షణాధికారులను నియమించారు. శిక్షణలో భాగంగా ఆరు నెలలకు పైగా శిక్షణ తీసుకుంటే తప్ప బోధపడని కంప్యూటర్ తరగతులను నెల రోజులలో మొక్కుబడిగా నేర్పించడం, ఆంగ్లభాషా పరిజ్ఞానం పెంచడంలో భాగంగా కొంతలో కొంత ఆంగ్ల వ్యాకరణం నేర్పిస్తున్నారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతి యువకులకు ఉపాధి కల్పించేందుకు ఈ శిక్షణా శిబిరానికి పిలిపించి శిక్షణ ఇస్తున్నారు.రెండు నెలల అనంతరం బెంగళూరు లాంటి నగరాలలో గల పరిశ్రమలు, వ్యాపార సంస్థలలో చిన్న చిన్న ఉద్యోగాలకు కల్పించి అక్కడికి పంపుతున్నారు.ఈ సందర్భంగా నెలకు రూ.15, 20 వేలు వేతనం ఇస్తామని చెప్పి.. ఈ మేరకు అధికారుల వద్ద ఒప్పంద పత్రాలలో సంతకం. చేసిన అధికార్లు అనంతరం జరిగే పరిణామాలపై దృష్టి పెట్టడం లేదు. ఉద్యగంలో చేరిన వారికి నెల అనంతరం నిబంధనలకు విరుద్ధంగా కేవలం రూ.10 వేలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. అదేమిటని అడిగితే మీలో నైపుణ్యం లేదు..నైపుణ్యం వృద్ధి చెందాక జీతం పెంచుతామని చెబుతున్నారు. నగరాలలో అంత తక్కువ వేతనం లో బ్రతకలేక వారంతా ఇంటిదారి పడుతున్నారు.కొందరు అక్కడి పరిస్థితులకు అనుగుణంగా పక్కదారి పడుతున్నారు. యధావిధిగా పుణ్యకాలం కాస్త ఈ విధంగా ప్రభుత్వమే దుర్వినియోగం చేస్తోంది. ప్రస్తుతం చాలా చోట్ల జరుగుతున్న జాబ్ మేళాలో ఎంపికైన యువత పరిస్థితి ఇలాగే ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళుతెరిచీ ఏం ఎస్ ఎం ఇ.( యువ పారిశ్రామిక వేత్తలు) గా తీర్చిదిద్దాల్సిన అవసరం చాలా ఉంది. నిజాయితీగా కాలం వెచ్చించి కనీసం మూడు నెలల శిక్షణను అందచేసి సంబంధిత అంశంపై పూర్తి అవగాహన కల్పించే పనిని చిత్తశుద్ధితో నిర్వహించాలి.అనంతరం ఎలాంటి పూచీకత్తు లేకుండా బ్యాంకు ద్వారా యూనిట్ ఏర్పాటుకు రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించడం చాలా మంచిది. ఇప్పటికైనా ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కోటలో....కూటమి గెలుపే లక్ష్యం

.....పెనుకొండ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై మంత్రి సవిత సమీక్ష.

....మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి.

..... అన్ని వార్డుల్లో కూటమి జెండా ఎగరాలి: మంత్రి సవిత.

**పెనుకొండ సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంత్రం.**



పెనుకొండ క్యాంపు కార్యాలయంలో పెనుకొండ మున్సిపాలిటీకి చెందిన నాయకులతో రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి శ్రీమతి ఎస్. సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులతో మంత్రి చర్చించారు. పెనుకొండ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మరింత మెరుగుపరిచేందుకు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. వార్డుల వారీగా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కృషి చేయాలని నాయకులకు తెలిపారు. అదేవిధంగా మరికొద్ది రోజుల్లో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి సవిత ఆదేశించారు. ప్రతి వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు పెనుకొండ మున్సిపాలిటీలోని అన్ని వార్డులను కూటమి కైవసం చేసుకునేలా సమష్టిగా పనిచేయాలని మంత్రి సవిత నాయకులకు పిలుపునిచ్చారు. ప్రజల ఆశీస్సులతో పట్టణంలోని ప్రతి వార్డులో కూటమి అభ్యర్థులను గెలిపించేలా ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకోవాలని ఆమె సూచించారు.ఈసమావేశంలో పెనుకొండ మున్సిపాలిటీకి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## అంభికా చేతుల మీదుగా... టీచర్ జగదీష్ కు అవార్డు.




**గోరంట్ల సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలోని శ్రీ సత్య సాయి అక్షర జ్యోతి శిక్షణ కేంద్రం ద్వారా సంచార జాతుల విద్యాభివృద్ధికి కృషి చేస్తూ ఒంటరి మహిళల జీవితాలలో వెలుగులు నింపుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి వికలాంగులు వృద్ధులు మానసిక వికలాంగుల జీవనోపాధికి కృషి చేయుచున్న రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ శ్రీ దేవాంగం జగదీశ్వర్ కి అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గం సభ్యులైన అంబికా లక్ష్మణ్ చేతుల మీదుగా జ్ఞాపిక ప్రశంసా పత్రము శాలువా పూలహారంతో ఘన సన్మానం చేయడం జరిగింది ఈ కాలేజీ ఈ కార్యక్రమానికి హార్స్ కాలేజీ ప్రిన్సిపాల్ పద్మశ్రీ సత్యసాయి కాలేజీ ప్రిన్సిపాల్ మధుమాల అనంతపూర్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ అకాడమీ నిర్వాహలైన భరత్ సుంకర రమేష్ పాల్గొనడం జరిగింది

సీమ వార్త సాయంకాలం
శుక్రవారం
4 సెప్టెంబర్ 2026

# ఉద్యోగ సంఘాల పోరాటానికి ఫలితం - సీఎంతో చర్చలకు పిలుపు

**ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం దిశగా అడుగులు**

**సీఎం భేటీపై ఆశాభావం వ్యక్తం చేసిన వెంకటేష్ బాబు**

**తాడిపత్రి, సెప్టెంబర్ 4 సాయంత్రం :** ఉద్యోగ సంఘాల నిరంతర పోరాటానికి ఫలితం దక్కింది. ఉద్యోగలోకం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న శుభవార్తకు సమయం ఆసన్నమైంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కార దిశగా రేపు సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో ఏపీ జేఏసీ బృందం కీలక చర్చలు జరపనుంది. ఏపీ జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ (సాగర్) నేతృత్వంలో ఈ భేటీ జరగనుంది. 11వ పీఆర్సీ బకాయిలు, 5 విడతల డీఏ బకాయిలు, సరెండర్ లీవ్, పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లులు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన ఆర్థిక,




ఆర్థికేతర సమస్యలను ఈ భేటీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయాలు వచ్చేలా కృషి చేయనున్నట్లు ఏపీ జేఏసీ అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ భవనారి వెంకటేష్ బాబు తెలిపారు. గత వారం రోజులుగా ఉద్యోగుల మనోభావాలను, సమస్యల లోతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్చల ద్వారా పరిష్కారం సాధించేందుకు సాగర్ చేస్తున్న నిరంతర ప్రయత్నాలకు ముఖ్యమంత్రి నుండి వచ్చిన ఈ ఆహ్వానం ఒక సానుకూల సంకేతమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ "ముఖ్యమంత్రి ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా ఉన్నారు. రేపటి భేటీతో ఉద్యోగులకు న్యాయం జరిగి తీపి కబురు అందుతుందని నమ్ముతున్నాం" అని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సరస్వతి విద్యామందిరంలో కృష్ణాష్టమి వేడుకలు





**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**చిన్నారులకు బహుమతులను అందించిన బీజేపీ నాయకులు పార్థ సారథి రెడ్డి**

**సోమందేపల్లి సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి విద్యామందిరంలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా బీజేపీ యువ నాయకులు పార్థసారథి రెడ్డి, సీనియర్ నాయకులు వేదవ్యాస్ స్వామి, మాజీ సర్పంచ్ డీసీ రత్నమ్మ, ఈశ్వర్ రబ్బర్ ఫ్యాక్టరీ యజమాని రాజమణి, సీఎన్ లక్ష్మీనారాయణ లు హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రతి పండుగను అందరూ కలిసి మెలిసి చేసుకోవాలన్నారు. ధర్మంగా నీ పని నువ్వు చెయ్యి, ప్రతిఫలం నేను ఇస్తా, ధర్మ పరిరక్షణకు కర్తవ్యం నిర్వహణలో అందరికి ఆదర్శంగా ఉండు అన్నాడు శ్రీ కృష్ణుడు అన్నారని గుర్తు చేశారు. భగవద్గీతలో శ్రీ కృష్ణుడు చెప్పిన ప్రతి మాటను మనం పాటించాలని, తల్లిదండ్రులకి, గురువులకు,పెద్దలకు గౌరవం ఇవ్వాలని, మంచి చదువు చదివి ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం చిన్నారులతో కలిసి ఉట్టికొట్టడం ప్రారంభించారు. శ్రీ కృష్ణ, గోపికల వేషధారణి లో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం చిన్నారులకు బహుమతులను అందజేశారు. పాఠశాల సిబ్బంది ముఖ్య అతిథులకు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మంజునాథ్, సీనియర్ నాయకులు నిమ్మకాయల ప్రసాద్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**....ఘనంగా ప్రత్యేక పూజలు.. వైభవంగా శ్రీకృష్ణుడి ఉరేగింపు**





**డీ.హీరేహాల్, సెప్టెంబర్ 4 సీమవార్త సాయంకాలం :** డీ.హీరేహాల్ గ్రామంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నైవేద్య కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడికి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.అనంతరం శ్రీకృష్ణుడి విగ్రహాన్ని అలంకరించిన వాహనంపై ఏర్పాటు చేసి గ్రామ పురవీధుల్లో వైభవంగా ఉరేగింపు నిర్వహించారు. ఉరేగింపులో మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులను బాలకృష్ణుడి వేషధారణలో అలంకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఉత్సవంలో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణ నామస్మరణతో సందడి చేశారు. పూజలు, ఉరేగింపుతో గ్రామంలో ఆధ్యాత్మిక, పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం సభ్యులు, మహిళలు, యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పశువుల షెడ్ల నిర్మాణానికి భూమిపూజ



**...మురడిలో పశువుల షెడ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు**

**డి.హీరేహాల్ సెప్టెంబర్ 4 సీమవార్త సాయంకాలం :** విజి రాం జి కార్యక్రమంలో భాగంగా డి.హీరేహాల్ మండలం మురడి గ్రామపంచాయతీలో పశువుల షెడ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. మురడి ఎంపీటీసీ గంగాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఏపీఓ రామకృష్ణ , టీఏ సోమనగౌడ , ఎఫ్ఏ శివరాజు హాజరై పశువుల షెడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుపోషణను ప్రోత్సహించేందుకు పశువులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో... విద్యాధరణి.



**గోరంట్ల సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలం గోరంట్ల పట్టణం ప్రాచీన మాధవరాయుని దేవాలయం నందు జరిగిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.ధర్మాన్ని కాపాడి, అధర్మాన్ని అంతం చేసి, సత్యం, ప్రేమ, కర్తవ్యబోధతో జీవించమని మానవాళికి మార్గనిర్దేశం చేసిన శ్రీకృష్ణ పరమాత్మ జన్మదినమైన శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం సందర్భంగా గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విధ్యా ధరణి కృష్ణాష్టమి వేడుకలలో భక్తులతో కలిసి పాల్గొనడం జరిగింది. అదేవిధంగా గుమ్మయ్యగారి పల్లి దగ్గర యాదవుల సంఘం వారు ఏర్పాటు చేసిన జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడ మైనది. ఈ కార్యక్రమం లో జి ఎమ్ సురేష్,దేవి స్వామి, పులేరు హరి, వృషభ ఆలయకమిటీ సభ్యులు, ప్రజలు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యాడికిలో ఘనంగా

## బాల రమేష్ బాబు జన్మదిన వేడుకలు





**యాడికి సెప్టెంబర్ 04 సీమ వార్త సాయంకాలం** యాడికి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు 64వ జన్మదిన వేడుకలు శుక్రవారం ఆగాపే ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని కమలపాడు రోడ్ లోని అగాపే ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు బత్తుల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా జన్మదిన సందర్భంగా ఆయనకు దీవించి కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో వెల్లబోయిన వెంకటేష్ దేరంగుల శివశంకర్ కళ్లమడి కరుణాకర్ టైలర్ చాంద్ బాషా చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల సేవలకు రామచంద్రప్ప కి....

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**గోరంట్ల: సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంత్రం.** మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి, ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్న గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు రామచంద్రప్ప గారికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. 30 సంవత్సరాల ఉపాధ్యాయ సేవా కాలంలో రామచంద్రప్ప అనేక మంది విద్యార్థులకు విద్యాబోధన అందించడంతో పాటు, వారి ప్రతిభను వెలికితీసి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించారు. విద్యార్థుల అభివృద్ధికే పరిమితం కాకుండా పాఠశాల అభివృద్ధి కోసం కూడా నిరంతరం కృషి చేస్తూ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారు. విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, విద్యా ప్రమాణాల మెరుగుదలకు తన వంతు కృషి చేసిన రామచంద్రప్ప సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల పాఠశాల సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఈశ్వర్ ప్రసాద్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం రామచంద్రప్పను ఘనంగా అభినందించి, ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల అభివృద్ధికి మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు

## పుట్టినరోజు వేడుకల్లో టీడీపీ యువ నాయకుల సందడి

..,మోహన్ రెడ్డి, బండి క్రిష్టప్పలకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



**డి హిరేహాల్ సెప్టెంబర్ 4 సీమవార్త సాయంకాలం:** డి.హిరేహాల్ మండలం టీడీపీ మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్టప్పల పుట్టినరోజు సందర్భంగా మండల టీడీపీ యువ నాయకులు సోమలాపురం శంకర్, హడగలీ వన్నూరుస్వామి, వడ్డే మారెన్న తదితరులు పాల్గొని ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పూలమాలలు, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.



**పెనుకొండ సెప్టెంబర్ 4 సీమవార్త.** పట్టణంలోని కోటలోపల వెలసిన శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ వేణుగోపాల స్వామివారికి విశేష పూజలు చేశారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా సరస్వతి విద్యా మందిర్ పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. చిన్నారుల ఆకట్టుకునే వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఆర్డీఓ ఆనంద్ కుమార్ స్వామి ప్రత్యేక పూజలో పాల్గొని మొక్కులు తీర్చు కున్నారు.అనంతరం పట్టణ పుర వీధుల్లో భక్తి శ్రద్ధలతో స్వామిని ఊరేగింపు నిర్వహించారు.కార్యక్రమంలో పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గోని తీర్థ ప్రసాధాలు తీసుకున్నారు.కార్యక్రమం లో,తెదేపా అర్బన్ కన్వీనర్ శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ నాయకులు అశ్వర్థ నారాయణ, ప్రభంజనస్వామి, ఖన్నాస్వామి, పులుగూర శ్రీనివాసులు,కురబ నంజుండ, కృష్ణ మూర్తి, కొండాపురం ఈశ్వరయ్య, ,శంకరప్ప, వెంకటేశులు, బిజెపి జయరాం, బిజెపి హనుమంతు,జనసేన శ్రీదేవి, లక్ష్మీ దేవి, అనసూయమ్మ , రత్నమ్మ, బోయ సోము, గోపి కృష్ణ,మల్లికార్జున ఆలయ కమిటీ సభ్యులు మునెప్ప, ఆంజనేయులు, శ్రీకాంత్, మిలట్రీ నారాయణప్ప, ఎన్డీయే కూటమి నాయకులు, పట్టణ ప్రముఖులు, భక్తులు, పట్టణ ప్రజలు హాజరై శ్రీ వేణుగోపాల స్వామివారిని దర్శించుకున్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**-- వైభవంగా జ్యోతుల ఉత్సవం**



**సోమందేపల్లి సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంకాలం** మండల పరిధిలోని నల్లగొండ రాయనపల్లి లో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. కృష్ణాష్టమి వేడుకలు సందర్భంగా జ్యోతుల ఉత్సవం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో మహిళలు భక్తులు యోధులను శిరస్సుపై ధరించి ఊరేగింపుగా సాగారు. ప్రతి ఇంటా గ్రామస్తులు జ్యోతులను నీరాజనాలు పలికి స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. చిన్నారుల గోపికలు బాలకృష్ణుల వేషధారణలో గ్రామంలోని భజన బృందాల కీర్తనలు కోలాటం చాలా జ్యోతుల ఉత్సవానికి మరింత శోభను చేకూర్చాయి. గ్రామాన్ని సుభిక్షంగా ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రజలు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ జ్యోతుల ఉత్సవాన్ని దైవభక్తితో నిర్వహించారు. అనంతరం భక్తులందరికీ భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఏటా కృష్ణాష్టమి వేడుకలను గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకోవడం మనవాయితీగా వస్తుందని శ్రీ వేణుగోపాలస్వామి వారి కృపా కటాక్షాలు గ్రామ ప్రజలందరికీ నిరంతరం ఉండాలని ఆకాంక్షించారు.

## మండల షాపు యజమానులకు పోలీసుల హెచ్చరిక



**సోమందేపల్లి సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంకాలం** మండలంలోని షాపు యజమానులు అనుమతులు లేకుండా బాణసంచా నిల్వ ఉంచినా విక్రయించినా క్రిమినల్ కేసులు తప్పవని ఎస్ఐ సుధాకర్ యాదవ్ హెచ్చరికలు జారీ చేశారు. అధికారుల నుంచి చట్టబద్ధమైన అనుమతులు పొందకుండా క్రాకర్స్/బాణసంచా నిల్వ చేయడం, అక్రమంగా స్టాక్ పెట్టుకోవడం లేదా విక్రయించడం చేయరాదని రేపటి నుండి మండలంలో బాణసంచా అక్రమ నిల్వలు, విక్రయాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.తనిఖీలలో అనుమతులు లేకుండా బాణసంచా నిల్వ చేసినా లేదా విక్రయించినా, సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి, తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఇప్పటికే ఎవరి వద్దైనా అనుమతులు లేకుండా బాణసంచా స్టాక్ ఉంటే తెలిసి అయినా, తెలియక అయినా అనుమతులు లేకుండా నిల్వ చేసిన బాణసంచాను వెంటనే విక్రయించకుండా, సంబంధిత అధికారుల/అనుమతిగల స్టాక్ పాయింట్‌కు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని బాణసంచా విక్రయించాలనుకునే వారు తప్పనిసరిగా అవసరమైన చట్టబద్ధమైన అనుమతులు పొందిన తరువాత మాత్రమే బాణసంచా విక్రయించాలన్నారు.అనుమతి లేకుండా బాణసంచా నిల్వ = చట్టపరమైన చర్యలు అనుమతి లేకుండా విక్రయం = క్రిమినల్ కేసు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులకు సహకరించాలని ఎస్.ఐ కోరారు.

## ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై ఉక్కుపాదం

## - 21 ఆటోలకు జరిమానా

**నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు - రోజూ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది - సీఐ ఆరోహణరావు**



**తాడిపత్రి సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంత్రం:** అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 21 ఆటోలకు పోలీసులు జరిమానా విధించారు. పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల నేపథ్యంలో తాడిపత్రి పట్టణ సీఐ ఆరోహణరావు ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. బస్టాండ్, పాత బస్టాండ్ సర్కిల్, పెన్నా బ్రిడ్జి వద్ద ప్రధాన కూడళ్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో లైసెన్స్ లేకుండా ఆటోలు నడపడం, ఓవర్ లోడ్, యూనిఫామ్ లేకపోవడం, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించడం, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలకు పాల్పడిన 21 ఆటోలను గుర్తించి ఒక్కో ఆటోకు జరిమానా విధించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరి భద్రత కోసమేనని, నిబంధనలు అతిక్రమిస్తే ఎవరికైనా చర్యలు తప్పవని సీఐ ఆరోహణరావు హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ రోజూ కొనసాగుతుందని, తదుపరి నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ చేస్తామని ఆయన తెలిపారు. పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సీమ వార్త సాయంకాలం

శుక్రవారం
4 సెప్టెంబర్ 2026

# కృష్ణాష్టమిలో... గోపికలకు "లక్ష్మీ" గిఫ్ట్స్





**.....గోరంట్ల మాధవరాయుడు దేవస్థానంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు**

**.....శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులకు బహుమతుల పంపిణీ**

**గోరంట్ల, సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణం లోని స్థానిక మాధవరాయుడు దేవస్థానంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా గోరంట్ల మండల బీజేపీ కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులకు బిజెపి గోరంట్ల మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ, సొంత ఖర్చులతో బహుమతులు ఏర్పాటు చేశారు. ఈ బహుమతులను శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి తో కలిసి ఆయన బహుమతులను అందజేసి అభినందించారు. చిన్నారుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ మారెమ్మ దేవి ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ బి. దేవరాజు స్వామి, పులేరు పొగాకు హరినాథ్, ఉపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, నరెద్దుల రాజారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహకులు సూరి, బీజేపీ నాయకులు లక్ష్మీదేవమ్మ, అలివేలు, లక్ష్మారెడ్డి తదితరులతో పాటు మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

# సొంతూరి జనానికి....నాగేంద్రుడి అండ.

**తాగునీటి కష్టాలు తీర్చిన సవితమ్మ వీరాభిమాని**

**ఉచిత ట్యాంకర్ తో ప్రజల దాహార్తి తీర్చిన వద్దే నాగేంద్ర, ఉత్తమ రెడ్డి**




**గోరంట్ల సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలం కమ్మలవాండ్లపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. ఎండల తీవ్రత పెరగడం, భూగర్భ జలాలు అడుగంటడం, బోర్లు వట్టిపోవడంతో గ్రామంలోని ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ నల్లాల్లో నీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు దూర ప్రాంతం వెళ్లి బిందెలతో నీరు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన సవితమ్మ వీరాభిమాని, యువ నాయకుడు వద్దే నాగేంద్ర మరియు మాజీ సర్పంచ్ ఉత్తమ్ రెడ్డి తక్షణమే స్పందించారు. తన సొంత ఖర్చులతో ఉచిత తాగునీటి ట్యాంకర్ ను ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రతి వీధిలోకి తిరిగి ప్రజలకు తాగునీటిని అందించారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా ట్యాంకర్ ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని సరఫరా చేస్తుండటంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు బిందెలు, క్యాన్లతో క్యూ కట్టి నీళ్లు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాగేంద్ర, ఉత్తమ రెడ్డి మాట్లాడుతూ – "మా ఊర్లో మంచినీటి కోసం మా అమ్మలు, అక్కలు పడుతున్న కష్టం చూడలేకపోయాను. ప్రభుత్వం నుండి శాశ్వత పరిష్కారం వచ్చే వరకు నా వంతుగా ఈ చిన్న సహాయం చేస్తున్నాను. ఇది రాజకీయం కోసం కాదు, మానవత్వంతో చేస్తున్న సేవ" అని అన్నారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ.. " గత కొద్ది రోజులుగా ఒక్క చుక్క నీరు కూడా రాలేదు. ఇలాంటి సమయంలో వద్దే నాగేంద్ర ముందుకొచ్చారు ఆయన చేసిన సహాయం మరువలేనిది" అని కొనియాడారు. ఉచిత ట్యాంకర్ సేవలతో పాటు, గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి కొత్త బోరు వేయించేందుకు, పైప్ లైన్ మరమ్మతులు చేయించేందుకు కృషి చేస్తామని నాగేంద్ర, ఉత్తమ్ రెడ్డి హామీ ఇచ్చారు.

## నేతన్న సేవా పథకంపై
## జాప్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం.

ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు.



**ధర్మవరం సెప్టెంబర్ 04,సాయంకాలం సీమ వార్త :** ధర్మవరం చేనేత కార్యాలయం నందు ఏపీ చేనేత కార్మిక సంఘం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జె.వి.రమణ ,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏ ఖాదర్ భాషా, గుంపు హరి మాట్లాడుతూ, మొదటి విడతలో నేతన్న సేవా పథకం వర్తించని అర్హులైన కార్మికులకు ఆగస్టు 30 తారీఖున అందరి అకౌంట్ లోకి జమ చేస్తామని చేనేత జౌళి శాఖమంత్రి శ్రీమతి సవితమ్మ చెప్పడం జరిగినదని, ఆగస్టు 30 తారీఖున ఆదివారం అయినప్పటికీ జమ చేస్తామని పదేపదే చెప్పడం జరిగినదని అయితే నాలుగు రోజులు అయినప్పటికీ జమ కాలేదని, మరల అధికారులతో చర్చలు జరిపి పదవ తారీకు లోపు అందరి అకౌంట్లు లోకి నేతన్న సేవా పథకం జమ చేస్తామని హామీ ఇవ్వడం జరిగినదని, అయితే ఈ విధంగా తేదీలు పొడిగించడం వలన చేనేత కార్మికులు విపరీతమైన ఆందోళనకు గురి అవుతున్నారని, మొదటి విడతలో అర్హులైన కార్మికులను గుర్తించకపోవడం ఈ పథకం అనర్హుల పాలైనదని, ఇప్పటికైనా అర్హులైన ప్రతి చేనేత కార్మికునికి నేతన్న సేవా పథకం వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని ,ఆ విధంగా కాకుండా కార్మికులకు అన్యాయం జరిగే విధంగా రెండో విడత కూడా జరిగితే ఏపీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అర్హులైన ప్రతి చేనేత కార్మికులను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత కార్మిక సంఘం నాయకులు అన్నం సూరి ,పులిచెర్ల హరి, లోకేష్ ,సిఐటియు నాయకులు ఎల్. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు
## పూల రామకృష్ణకు సయాటిక సర్జరీ.

**కాపునాడు జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ పరామర్శ.**



**ధర్మవరం సెప్టెంబర్ 04, సాయంకాలం సీమ వార్త :** ధర్మవరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పూల రామకృష్ణ (సీబీఎన్ రామకృష్ణ) ఇటీవల సయాటికా ఆపరేషన్ చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారని, విషయం తెలుసుకున్న శ్రీ సత్యసాయి జిల్లా కాపునాడు జిల్లా అధ్యక్షులు ఇటికింటి మహేష్ రాయల్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా పూల రామకృష్ణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,వారు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజా సేవలోకి రావాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు . ఈ పరామర్శ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తోట నారాయణస్వామి (లెజెండ్), తోట వాసుదేవ రాయల్, ఎర్రజోడు ప్రభాకర్, పూల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో భాగమైన యాదవ్‌లు.

గోరంట్ల మాధవరాయుని ఆలయ ప్రాంగణంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.



**గోరంట్ల సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంత్రం.** చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఆనందంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగ కృష్ణాష్టమి. ఒకవైపు ప్రజలతో పాటు మరోవైపు కృష్ణుని సొంత కుల బాంధవునిగా భావించే యాదవులు సైతం ఒక పండుగ వాతావరణం లో వేడుకల్లో పాల్గొని సంబరాలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా శుక్రవారం గోరంట్ల పట్టణంలోని మాధవరాయిని ఆలయ ప్రాంగణంలో జరిగిన శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో గోరంట్ల మండల అఖిల భారత యాదవ సంఘం నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసప్ప, రాష్ట్ర నాయకులు కొత్తపల్లి నరసింహులు, మండల అధ్యక్షులు ఆంజనేయులు, సింగిరెడ్డిపల్లి నరసురాం తదితరులు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కృష్ణాష్టమి యొక్క ప్రాముఖ్యతను శ్రీకృష్ణుని యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో భాస్కర, సింగిరెడ్డిపల్లి భాస్కర, బూచేపల్లి ఆదినారాయణ, ఖాజాపురం రాజా, గణేష్, పులగుర్లపల్లి నరసింహులు, రెడ్డి చెరువు పల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిపల్లిలో వర్షాలు కురవాలని బొడ్రాయి కి పూజలు



**సోమందేపల్లి సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంకాలం** మండల కేంద్రంలోని గుడిపల్లి గ్రామంలో వెలసిన గ్రామ దేవత (బొడ్డమ్మ) బొడ్రాయి కి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో పురోహితులతో శుక్రవారం పూజలు నిర్వహించారు. 101 పుష్పాలతో, 101 నీటి బిందెలతో మహిళలు నీటిని పోసి పూజలు చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ వర్షాలు బాగా కురవాలని పశువులకు వ్యాధులు రాకుండా ఉండాలని పంటలు బాగా పండాలని అందరిపై ఆశీస్సులు బాగా ఉండాలని ఆకాంక్షించిస్తూ పూజా కార్యక్రమాలు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఇతర ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ సేవలకు... "గొడుగు" తోడు.

.....రెడ్‌క్రాస్ చైర్మన్‌కు గొడుగు చారిటబుల్ ట్రస్ట్ ఘన సన్మానం

....నేత్రదానం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కలిసి పనిచేద్దాం

....ధర్మవరంలో జరిగే సేవా కార్యక్రమాలకు తప్పక హాజరవుతానన్న...రెడ్‌క్రాస్ చైర్మన్ సురేష్



**గోరంట్ల: సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంత్రం.** గొడుగు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలకు మరింత విస్తృత ప్రచారం కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా గొడుగు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గొడుగు నాగరాజు,ట్రస్ట్ సభ్యులు,సీనియర్ జర్నలిస్ట్ జయరాం రెడ్డి,దేవేంద్ర తదితరులు గోరంట్లలోని తన నివాసంలో రెడ్‌క్రాస్ చైర్మన్ సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గొడుగు నాగరాజు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా నేత్రదానం ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని రెడ్‌క్రాస్ చైర్మన్ సురేష్‌ను కోరారు. ధర్మవరంలో నిర్వహించే సామాజిక సేవా,నేత్రదాన అవగాహన కార్యక్రమాలకు తప్పక హాజరై సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రెడ్‌క్రాస్ చైర్మన్ సురేష్ స్పందిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ప్రజలకు మేలు చేసే కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తానని తెలిపారు. నేత్రదానం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సామాజిక సేవకు సంబంధించిన కార్యక్రమాలను సమష్టిగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

## విద్యలో వైద్యం శ్రావణి సొంతం.

.....ఎంబీబీఎస్ సీటు సాధించిన ఈడిగ శ్రావణి కి ఘన సన్మానం.



**గోరంట్ల సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణం లోని ఆటో డ్రైవర్ నారాయణ స్వామి, లావణ్య దంపతుల కుమార్తె ఈ, శ్రావణి కి ఈ సంవత్సరం జరిగిన నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఆర్ వి ఎస్ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సస్ , చిత్తూర్ కాలేజీ నందు ఎంబీబీఎస్ ఫేస్ -1 లో ప్రభుత్వ సీటు పొందినందుకు గాను సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు నాగే నాయక్, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, జయరామ్ ,మాజీ వార్డు సభ్యులు ఆగిశం నాగరాజు, కురుబ మల్లికార్జున,శివప్ప, తిమ్మప్ప, జయ కుమార్, తదితరులు పాల్గొని ఘనంగాపూల మాలలు శాలువాలతో సన్మానం చేశారు,అలాగే శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రావణి మా ఊరి ఆణిముత్యం...
## ఆ మూడు ఫ్యామిలీల అభినందనలు.

**శ్రవణికి ఆర్థిక సాయం అందజేసిన... తిమ్మప్ప మరియు నాగరాజు, దివాకర్ కుటుంబాలు.**



**గోరంట్ల సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ నారాయణస్వామి కుమార్తె ఎంబిబిఎస్ సీటు సాధించడం పై అభినందిస్తూ గోరంట్ల పట్టణానికి చెందిన టిడిపి నాయకులు మరియు సమాజ సేవకులు ఆగిశం నాగరాజు, తిమ్మప్ప, సాఫ్ట్వేర్ ఇంజనీర్ దివాకర్ కుటుంబీకులు శ్రావణి కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆటో డ్రైవర్ నారాయణస్వామి నివాసం వద్దకు ఆ మూడు కుటుంబాల సభ్యులు చేరుకుని విద్యార్థి శ్రావణిని అభినందిస్తూ విద్యకు చేయూతగా తమ వంతు బాధ్యతగా ఆర్థిక సహాయం అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు నాగరాజు కుటుంబ సభ్యులు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక:
## కృష్ణ, రాధల వేషంలో విద్యార్థులు



**పావగడ: సెప్టెంబర్ 4 సీమ వార్త సాయంత్రం.** పావగడ: : పట్టణంలోని వెంకటేశ్వర పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుక ఘనంగా జరిగింది. విద్యార్థులు కృష్ణుడు, రాధ వేషధారణలతో సందడి చేశారు. పసుపు ధోతి, తలలో నెమలి పింఛం, చేతిలో పిల్లనగ్రోవి పట్టుకున్న చిన్నారి కృష్ణుడు, సాంప్రదాయ లెహెంగా ధరించి నవ్వుతూ నిలబడిన రాధ వేషధారులు అందరి దృష్టిని ఆకర్షించారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881